'కాసాని' గెలుపు.. బీసీల సాధికారతకు నాంది

బీసీ బిడ్డ గెలుపునకు కంకణబద్ధులై పనిచేయాలి
కులహంకారంతోనే బీసీల్లో చిచ్చుపెడుతున్న కాంగ్రెస్ నేతలు
బీసీ అభ్యర్థి గెలుపుతోనే బీసీలకు సామాజికంగా న్యాయం

నీతి, నిజాయితీ, నిబద్ధతతో బీసీలంతా సంఘటితంగా పోరాడితే రాజ్యాధికారం సాధ్యమవుతుందని బీసీ సంఘాలు పేర్కొంటున్నాయి. యాచించే స్థాయి నుంచి రాజకీయంగా శాసించే స్థాయికి ఎదగాలని నేతలు పిలుపునిస్తున్నారు. జనాభాలో బీసీలు అధికంగా ఉన్నప్పటికీ పార్లమెంటులో ప్రాతినిథ్యం లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీసీలను ఎదగకుండా చేస్తున్న కాంగ్రెస్ నేతల కుట్రలను చేవెళ్ల లోక్‌సభ నుంచే తిప్పికొడదామంటున్నారు. మభ్యపెట్టడం ఇక సాగదని.. ఆధిపత్య వర్గాల పార్టీలకు తేల్చి చెప్పాల్సిన సమయం వచ్చిందని నేతలు పేర్కొంటున్నారు. మన ఓట్లు మనమే వేసుకుందాం.. అనే నినాదాన్ని అన్ని గ్రామాలకు, బీసీ కులాలకు చేరేటట్లు చేసి మేల్కొలుపుదామని చెబుతున్నారు. బీసీ బిడ్డ కాసానిని గెలిపించే బాధ్యతను బీసీలంతా తీసుకుని కంకణబద్ధులై పనిచేయాలని వారు కోరుతున్నారు. కాసాని గెలుపుతో బీసీల సాధికారతకు నాంది పలకడమేగాక బీసీలోని అన్ని కులాలకు సామాజికంగా న్యాయం జరుగుతుందని బీసీ సంఘాల నేతలు స్పష్టం చేస్తున్నారు.

- రంగారెడ్డి, ఏప్రిల్ 24 (నమస్తే తెలంగాణ)

కాసాని గెలుపునకు కృషి చేయాలి

చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా బీసీ బిడ్డ కాసానికి టికెట్ ఇచ్చి బీఆర్ఎస్ ఈ వర్గంపై తన చిత్తశుద్ధిని చాటుకున్నది. జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుని బీసీల్లో ఐక్యతను నిరూపించుకుందాం. ఇతర పార్టీలు బీసీ వర్గాలకు సీటు ఇవ్వకపోవటంతోపాటు.. అవహేళనగా మాట్లాడటం సరికాదు. బీసీలు సైతం ఈ ఎన్నికల్లో విజ్ఞతతో వ్యవహరించాలి.

- శివ, గొట్టిముక్కల, వికారాబాద్

బీసీల ఓట్లే అధికం

అన్ని కులాల్లో బీసీల ఓట్లే అధికంగా ఉన్నాయి. తక్కువ శాతం ఉన్న కులాల వారు రాజకీయాల్లో రాణిస్తున్నారు. బీసీలను ఎన్నో ఏండ్లుగా అణగదొక్కుతున్నారు. ఇప్పటికైనా బీసీలు ఏకమై అహంకారంతో బీసీలను చులకనగా చేసి మాట్లాడుతున్న నేతలకు బుద్ధిచెబుదాం. బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకొని బీసీల సత్తా ఏంటో చూపిద్దాం.

- శ్రీనివాస్, గొట్టిముక్కల, వికారాబాద్

బడుగుల ఐక్యతను చాటి.. కాసానిని గెలిపిద్దాం

బడుగుల కోసం పోరాటం చేసే వ్యక్తి కాసానిని పార్లమెంట్ ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించుకుంటాం. ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీల కోసం పోరాటం చేసే వ్యక్తి జ్ఞానేశ్వర్. ప్రజా సంక్షేమం కోసం పాటుపడే నాయకుడు కాసాని గెలుపునకు అందరూ కట్టుబడి ఉండాలి. జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుని అహంకారపూరిత నేతలకు గుణపాఠం నేర్పాలి.

- లక్ష్మప్ప, తాండూరు

ముదిరాజ్ బిడ్డను గెలిపించుకుంటాం

బీసీ నేత కాసానిని గెలిపించుకుంటాం. 96 కులాల ఐక్యవేదిక సాక్షిగా పార్లమెంట్ ఎన్నికల్లో జ్ఞానేశ్వర్‌కు మెజార్టీ తీసుకువచ్చేందుకు కృషి చేస్తాం. ముదిరాజ్‌లకు పార్టీ అండగా ఉన్నది. రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా బీఆర్ఎస్ విజయం ఖాయం. ఈ ప్రాంతంపై పూర్తి అనుభవం ఉన్న నేత కాసానిని ఎంపీగా గెలిపించుకుంటే చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది.

- శివరాజ్, తాండూరు

చేవెళ్ల గడ్డపై బీసీల సత్తా చాటుదాం

పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బీసీల సత్తా ఏంటో చూపిద్దాం. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలంతా ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. బీసీ నేతకు చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా టికెట్ కేటాయించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. చేవెళ్ల బరిలో నిలిచిన కాసాని జ్ఞానేశ్వర్ బీసీల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు.

- రాజుగౌడ్, హైతాబాద్, షాబాద్ మండలం

కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం. బీసీలకు దమ్ము, ధైర్యం ఉంటే కాసానిని గెలిపించుకోవాలని ఓ నాయకుడు విసిరిన సవాల్‌ను బీసీలంతా గమనించి ఓటు రూపంలో మన సత్తా చాటాలి. గతంలో ఎంపీలుగా ఉన్న నాయకులు సొంత ప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్న విషయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు.

- దినేశ్‌యాదవ్, కుమ్మరిగూడ, షాబాద్ మండలం

బీసీ బిడ్డ కాసానిని పార్లమెంట్‌కు పంపుతాం

బీసీ బిడ్డ కాసానిని పార్లమెంట్‌కు పంపి బీసీల ఐక్యతను చాటుతాం. ఏండ్ల కాలం నుంచి బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న కొంతమంది కాసాని జ్ఞానేశ్వర్‌కు టికెట్ ఇస్తే ఎలా గెలిపిస్తారని వెకిలి చేష్టలు చేస్తున్నారు. బీసీ బిడ్డ జ్ఞానేశ్వర్‌కు అండగా ఉంటాం. పార్లమెంట్‌లో బీసీల అభివృద్ధి కోసం గొంతెత్తే నాయకుడు కాసానిని గెలిపిస్తాం.

- శ్రీధర్‌గౌడ్, గౌడ సంఘం నాయకుడు, పాలమాకుల

బీసీ బిడ్డను గెలిపించి సత్తా చాటుతాం

బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి సత్తా చాటుతాం. చేవెళ్లకు ఎంపీ నియోజకవర్గం నుంచి బహుజన బిడ్డ కాసానిని గెలిపించి పార్లమెంట్‌లో బీసీలకు రావాల్సిన నిధులు తీసుకువచ్చేలా చూస్తాం. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపుతో అగ్రవర్ణాల్లోని కొంతమంది నాయకులకు తగిన బుద్ధి చెబుతాం.

- ఆంజనేయులు ముదిరాజ్, బీసీ నాయకుడు, శంషాబాద్

బహుజనులమంతా ఏకం అవుదాం

బహుజనులమంతా ఏకం అవుదాం. కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకొని ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం. అహంకారపరులు బీసీలకు దమ్ములేదని ఎగతాళిగా మాట్లాడుతున్నారు. అమ్ముడుపోయేవాళ్లని.. ధైర్యం ఉంటే బీసీ అభ్యర్థిని గెలిపించుకోవాలని సవాల్ విసురుతున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలను ఏకం చేసి చేవెళ్ల గడ్డపై విజయ కేతనం ఎగురవేద్దాం.

- విజయ్ కుమార్, బీసీ సంఘం నాయకుడు

బీసీల ఓట్లు చీలిపోకుండా చేద్దాం

చేవెళ్ల నియోజకవర్గంలో ఉన్న ప్రతి బీసీ ఓటరును కలుద్దాం. బీసీల సంక్షేమానికి నిరంతరం కృషి చేసిన కాసానిలాంటి పెద్ద మనిషిని గెలిపించుకుందాం. బీసీలం చీలిపోతే చిన్న చూపు చూస్తారు. అలాంటి పరిస్థితి రాకుండా చూద్దాం. సంఘటితమవుదాం. బీసీల సత్తా చాటుదాం. అత్యధికంగా ఉన్న బీసీలను అగౌరవపరుస్తున్న అహంకారపరులకు గుణపాఠం చెబుదాం.

- ఆనంద్ గౌడ్, గౌడ సంఘం నాయకుడు

బీసీల ఐక్యతతో జ్ఞానేశ్వర్‌కు ఓటేసి గెలిపిస్తాం

బీసీలందరం ఐక్యతతో ఉండి ఎంపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ నుంచి బరిలో ఉన్న కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓట్లేసి గెలిపిస్తాం. గతంలో కాసాని జ్ఞానేశ్వర్ 96 బీసీ కులాలను ఏకం చేసేందుకు కృషి చేశారు. కాంగ్రెస్, బీజేపీలు రెడ్డి సామాజిక వర్గాలకు టికెట్లు ఇచ్చారు. రెడ్డీలను ఓడించి కాసానిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం.

- రవిగౌడ్, అంగడి చిట్టంపల్లి, పూడూరు మండలం

కాసాని గెలుపు ఖాయం

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం. అయన గతంలోనే ఈ ప్రాంతానికి చెందిన బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచారు. అలాంటి నాయకుడు పార్లమెంట్‌కు వెళ్తే నిరుపేదల సమస్యల పరిష్కారంతోపాటు అభివృద్ధి చెందుతారు. బీసీ నాయకుడికి బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వడం అభినందనీయం.

- అశోక్, దేవనోనిగూడెం, పూడూరు మండలం

కలిసికట్టుగా పోరాటం చేద్దాం

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నాయకులు అహంకారంతో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి బీసీలంటే అర్థమయ్యేలా గుణపాఠం చెప్పాలి. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకుండా మనల్ని మనం కాపాడుకునే ప్రయత్నం చేద్దాం. బీసీ అభ్యర్థి కాసానికి మద్దతిచ్చి గెలిపించాలి.

- శేఖర్, మాదాపూర్

బీసీ నేతకే మద్దతివ్వాలి

కులమతాలను అనేక మంది రాజకీయాలకు ముడిపెడుతున్నారు. కుల పిచ్చితో ఇష్టం వచ్చినట్లు ఇతర కులాలను కించపరిచేలా మాట్లాడటం ఎంతవరకు సమంజసం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీసీల గురించి తమ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు. కాసానిని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బీసీల బలమెంటో తెలియజేస్తాం.

- రవికుమార్, హఫీజ్‌పేట్

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పాలి

- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
- **విజయోత్సవ ర్యాలీని తలపించిన 'రాగిడి' నామినేషన్ కార్యక్రమం**
- **ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన గులాబీ శ్రేణులు**

కుత్బుల్లాపూర్ నుంచి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి తరలివెళ్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, పార్టీ శ్రేణులు

దుండిగల్/కుత్బుల్లాపూర్/అల్లాపూర్/బాలానగర్, ఏప్రిల్ 24: పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమం విజయోత్సవ ర్యాలీని తలపించింది. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ నామినేషన్ దాఖల కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో వంద రోజుల కాంగ్రెస్ పాలనపై నిప్పులు చెరిగారు. ఒకరేమో మతం పేరుతో రాజకీయాలు చేస్తరు, మరొకరేమో యాదాద్రి లక్ష్మీనరసింహా స్వామి మీద ఒట్లు వేసి రాజకీయాలు చేస్తారన్నారు. సంక్షేమాన్ని గాలికి వదిలేసి ప్రజల బలహీనతలతో ఆటలాడుకునే ఇలాంటి రాజకీయ నాయకులకు మే 13న జరిగే ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలన్నారు. ఈ ఎన్నికల్లో వలస పక్షులైన ఈటెల రాజేందర్‌ను, పట్నం సునీత మహేందర్‌రెడ్డిలను పక్కకు పెట్టి స్థానికుడు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌లో తెలంగాణ వాణిని వినిపించాలన్నారు. కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్సీలు సురభి వాణి, శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, కేపీ వివేకానంద, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

– మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్‌కు ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ, బాలానగర్ కార్పొరేటర్ ఆపుల రవీందర్‌రెడ్డి, ఫతేనగర్ కార్పొరేటర్ సతీశ్‌గౌడ్ పార్టీ శ్రేణులతో కలిసి హాజరయ్యారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు పిలుపు మేరకు రాగిడి గెలుపు కోసం సైనికులుగా పని చేస్తామని స్పష్టం చేశారు.

రాగిడి విజయం ఖాయం

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ ర్యాలీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బీఆర్ఎస్ పార్టీ నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 24:మల్కాజిగిరి పార్లమెంట్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాగిడి నామినేషన్ ప్రక్రియలో ఎమ్మెల్యే కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించిందని, పేదలకు సంక్షేమ ఫలాలు అందాయన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలకు ప్రజలు ఆగమైయ్యారని, ఎన్నికలయ్యాక ఐదు నెలలైనా హామీలు అమలు కాకపోవడంతో ప్రజలందరూ కాంగ్రెస్ అంటేనే మండిపడుతున్నారన్నారు. ఈ ఎన్నికల్లో మరల బీఆర్ఎస్ పార్టీని ప్రజలందరూ ఆదరించడం ఖాయమన్నారు. మల్కాజిగిరిలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామినేషన్‌కు భారీగా శ్రేణులు తరలివచ్చారని, ఇదే స్ఫూర్తితో కార్యకర్తలు పనిచేసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిస్తారని తెలిపారు. మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ ఘట్టానికి కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలు ఉన్నారు.

ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ నుంచి మేడ్చల్ కలెక్టరేట్‌కు బయలుదేరిన బీఆర్ఎస్ నేతలతో కార్పొరేటర్ నర్సింహ యాదవ్

బాలానగర్ డివిజన్ నుంచి మేడ్చల్ కలెక్టరేట్‌కు బయలుదేరిన బీఆర్ఎస్ నేతలతో కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

కూకట్‌పల్లిలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ జూపల్లి, పార్టీ శ్రేణులు

డివిజన్‌లో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ బుధవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రచారపత్రాలను అందించి కాసానికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. చేవెళ్ల పురోగతి బీఆర్ఎస్ హయాంలోనే జరిగిందని, విశేష ప్రగతితో ప్రథమ స్థానంలో నిలిపిన ఘనత తొలి సీఎం కేసీఆర్‌దేనన్నారు. ప్రజల మద్దతును కూడగట్టి కాసానిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని, పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌దే హ్యాట్రిక్ విజయం: ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, ఏప్రిల్ 24: చేవెళ్ల పార్లమెంటు స్థానంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం తథ్యమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. స్వార్థ రాజకీయాలకు పాల్పడుతున్న వ్యక్తులకు ఓటమి తప్పదన్నారు. చేవెళ్ల అభ్యర్థి కాసాని గెలుపు కోసం కూకట్‌పల్లి డివిజన్‌లో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ బుధవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రచారపత్రాలను అందించి కాసానికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. చేవెళ్ల పురోగతి బీఆర్ఎస్ హయాంలోనే జరిగిందని, విశేష ప్రగతితో ప్రథమ స్థానంలో నిలిపిన ఘనత తొలి సీఎం కేసీఆర్‌దేనన్నారు. ప్రజల మద్దతును కూడగట్టి కాసానిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని, పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొన్నారు.

రేగులకుంట చెరువు సమస్యకు చెక్ : ఎమ్మెల్యే

మొక్కనాటి నీరుపోస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మాదాపూర్, ఏప్రిల్ 24 : మురికి కూపంలాంటి చెరువును స్వచ్ఛమైన తాగునీటి చెరువుగా తీర్చిదిద్దడం సంతోషంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీనగర్ కాలనీలో రేగులకుంట చెరువు సుందరీకరణలో భాగంగా సేల్స్‌ఫోర్స్ ఐటీ కంపెనీ వారి సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా స్వచ్ఛందంగా రూ.1.5 కోట్ల వ్యయంతో చేపట్టిన సుందరీకరణ పనులు పూర్తయిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ విచ్చేసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, సేల్స్ ఫోర్స్ సంస్థ ప్రతినిధులు, మల్లి గావడ్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేల్స్ ఫోర్స్ ప్రతినిధులు, మల్లి గావడ్ ఫౌండేషన్ సభ్యుల కృషితో రేగులకుంట చెరువుకు దశ దిశ మారిందన్నారు. ఎన్నో ఏండ్ల సమస్య నేటితో తీరినందున సంతోషంగా ఉందన్నారు. సాఫ్ట్‌వేర్ సంస్థ ప్రతినిధులు, మల్లి గావడ్ ఫౌండేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. మల్లి గావడ్ ఫౌండేషన్ సభ్యులు అమిత్, చైతన్య, రాము, సేల్స్ ఫోర్స్ ఐటీ కంపెనీ ప్రతినిధులు సుష్మ, కిరణ్మయి, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎర్రగడ్డ శ్రీనివాస ఉన్నారు.

దేవరాయంజల్‌లో ఎగిసిపడిన మంటలు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24: పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధి దేవరాయంజల్‌లో గోదాంల పక్కన బహిరంగ స్థలంలో మంటలు ఎగిసిపడటంతో గోదాముల నిర్వాహకులు ఉలిక్కిపడ్డారు. బుధవారం మధ్యాహ్నం ఇండ్ డోర్ గోడౌన్ పక్కన ఉన్న ఖాళీ స్థలాల్లో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో చెత్తాచెదారం తగులబడింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. స్థానికులు వాటర్‌ట్యాంక్ సాయంతో మంటలు ఆర్పివేశారు. దీంతో ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం జరగలేదు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

నాలాల్లో పూడికతీత పనులు పారదర్శకంగా జరగాలి

జడ్సీ అభిలాష

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 24: వర్షం నీటి నాలాల్లో పూడికతీత పనులు పారదర్శకంగా జరగాలని, పనులను వేగవంతం చేయాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అన్నారు. బుధవారం జోన్ కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న వర్షాలాన్ని దృష్టిలో పెట్టుకుని పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. నిబంధనలను కచ్చితంగా పాటించాలని, పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. కాలనీ సంక్షేమ సంఘాల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు రిజిస్టర్‌లను ఏర్పాటు చేయాలన్నారు. పూడికతీత పనులపై ఇంజినీరింగ్ ఏఈలను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ, ఈఈలు, డీఈలు, ఏఈలు ఉన్నారు.

రౌడీషీటర్ అబేద్ రిమాండ్

జగద్గిరిగుట్ట, ఏప్రిల్24:ప్రభుత్వ భూముల్లో కబ్జాలకు పాల్పడుతున్న రౌడీషీటర్ అబేద్‌ను జగద్గిరిగుట్ట పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ క్రాంతికుమార్ వివరాల మేరకు షాపూర్‌నగర్‌లో నివాసముండే అబేద్ గాజులరామారం డివిజన్ పరిధిలోని కైసర్‌నగర్, దేవేందర్‌నగర్ ప్రాంతాల్లో ఎకరాల కొద్దీ స్థలాలను తన ఆధీనంలోఉంచుకుని పేదలకు అమ్మి మోసగించాడు. ఇతనిపై 16 కేసులతోపాటు రౌడీషీటు నమోదైంది. పరారీలో ఉన్నాడు. బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు.

ఇంటర్‌లో సత్తాచాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

ఫస్టియర్‌లో 54.14 శాతం..
సెకండియర్‌లో 66.28 శాతం ఉత్తీర్ణత

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 24 : ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో.. కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్‌లో 54.14శాతం, సెకండియర్‌లో 66.25శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫస్టియర్‌లో 556 మంది పరీక్షలకు హాజరుకాగా, 301మంది విద్యార్థులు (54.14శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ సెకండియర్‌లో 480 మంది పరీక్షలకు హాజరుకాగా, 318 మంది విద్యార్థులు(66.25 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రూపలక్ష్మి మాట్లాడుతూ.. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరికి శుభాకాంక్షలు తెలిపారు.

సత్తా చాటిన విద్యార్థులు..

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న హొకేషనల్ గ్రూపులతో పాటు సాధారణ విభాగంలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.

ఇంటర్ ఫస్టియర్‌లో..

హొకేషనల్:గౌసియాబేగం-486/500(సీజీఏ), ఎ.రిషి కుమార్ సాగర్-484/500(సీజీఏ), మాతారి రవి-483/500(ఏ అండ్ టీ) మార్కులు సాధించారు.

జనరల్ విభాగంలో...

ప్రియాంకగుప్త-435/440(బైపీసీ), గొడుగు బిందు ప్రియా-499/470(ఎంపీసీ), సయ్యద్ సమీర్- 459/470(ఎంపీసీ), ఎం.భువనశ్రీ- 480/500(సీఈసీ), రంజన్ శ్రీవాస్తవ్-459/500(ఎంఈసీ), బిరాగి కల్యాణి-446/500(సీఈసీ) మార్కులు సాధించారు.

బిందుప్రియా

గౌసియాబేగం

మాతారి రవి

ప్రియాంకాగుప్త

ఇంటర్మీడియట్ సెకండియర్‌లో...

హొకేషనల్ విభాగం: ఆర్.ఓంకార్ అప్పా-981/1000(సీజీఏ),సక్కుల రమ్య-975/1000 (పీఎఫ్‌టీటీ), కాముని కుమారి-962/1000(సీజీఏ)మార్కులు సాధించారు.

జనరల్ విభాగంలో...

కావురు లకితారావు-947/1000(ఎంపీసీ), మెహ్రాజ్ ఉన్నీసా-938/1000(బైపీసీ), సమిత్ర కుమారా-934/1000 (ఎంపీసీ),టి.భువనేశ్వరి-927/1000(బీపీసీ), నబిలా బేగం 925/1000(సీఈసీ)లు ఉత్తమ మార్కులు సాధించారు.

కె.కుమారి

లకితారావు

మెహ్రాజ్ ఉన్నీసా

రిటైల్ రంగంలో వేగంగా మార్పులొచ్చాయి..

అవార్డులు అందజేస్తున్న రిటైలర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సీఈవో రాజగోపాలన్

మాదాపూర్, ఏప్రిల్ 24: ఆన్‌లైన్ సౌలభ్యంతో ఆఫ్‌లైన్ హామీలను మిలితం చేసే ఆధునీకరణ తరంగం ద్వారా తెలంగాణ రిటైల్ రంగం వేగంగా మార్పులు వచ్చినట్లు రిటైలర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సీఈవో కుమార్ రాజగోపాలన్ అన్నారు